

సిద్దిపేట సంగారెడ్డి మెదక్

శుక్రవారం 24-4-2026 పేజీలు : 8

పెళ్లి వేడుకల్లో పాల్గొన్న సీనియర్ కాంగ్రెస్ నాయకులు

కల్హార్. 23.ఏప్రిల్. ప్రజా జ్యోతిః
సంగారెడ్డి జిల్లా నారాయణఖేడ్ నియోజకవర్గం ఎమ్మెల్యే డాక్టర్.పి.సంజీవరెడ్డి. సోదరుడు పి వెంకట్ రెడ్డి తనయుడు పెళ్లి మహోత్సవాల్లో పాల్గొన్న సీనియర్ నాయకులు కల్హార్. మాజీ సర్పంచ్. బి. పోచయ్య. ఎం. శ్రీనివాస్ గౌడ్. గైని దేవిదాస్. పి. బాలరెడ్డి. తడుగురి రవి. పెళ్లి వివాహంలో పాల్గొని వధూవరులకు తలంబ్రాల చల్లి ఆశీర్వాదం ఇవ్వడం జరిగింది.

లూజ్ ఎల్‌టీ లైన్ సమస్య పరిష్కారం

లైన్మెన్ సేవలకు ప్రశంసలు

రాయికోడ్ ఏప్రిల్ 23 (ప్రజా జ్యోతి):
గ్రామ శివారులోని పాషా పటేల్ వ్యవసాయ క్షేత్రానికి వెళ్లే ఎల్‌టీ లూజ్ లైన్ సమస్యను స్థానికుల మేరకు వెంటనే పరిష్కరించారు.సమాచారం అందుకున్న వెంటనే లైన్మెన్ మక్సూద్ స్పందించి, సంబంధిత లైన్‌ను స్ట్రెంగ్తెనింగ్ చేసి సరిచేశారు. దీంతో రైతులకు కలిగిన ఇబ్బందులు తొలగిపోయాయి.ఇంకెక్కడైనా గ్రామ పరిసరాల్లో లేదా వ్యవసాయ క్షేత్రాల్లో లూజ్ లైన్లు ఉన్నట్లయితే తమ దృష్టికి

మిగతా 3లో...

అంగన్‌వాడీ సేవలు.. మరింత స్మార్ట్

మెదక్ ఏప్రిల్ 23
జిల్లాలోని అంగన్‌వాడీ కేంద్రాల పనితీరు మరింత స్మార్ట్‌గా మారనుంది. క్షేత్ర స్థాయిలో మాతా శిశు సంరక్షణ కోసం శ్రమిస్తున్న టీచర్ల సేవలను వేగవంతం చేసేందుకు ప్రభుత్వం నడుం బిగించింది. కొన్నేళ్లుగా పాత తరం ఫోన్లు, సాంకేతిక సమస్యలతో సతమతమవుతున్న సిబ్బందికి స్మార్ట్ ఫోన్ల పంపిణీకి శ్రీకారం చుట్టింది. అదేవిదంగా జిల్లాలో 41 మంది ఐసీడీఎస్ సూపర్‌వైజర్లకు, ఇరువురు ఐసీడీఎస్ ప్రాజెక్టు బ్లాక్ కో ఆర్డినేటర్లకు స్మార్ట్ ఫోన్లు అందించారు. 2021 సంవత్సరంలో అంగన్‌వాడీ కార్యకర్తలకు 2జీ సాంకేతికత కలిగిన ఫోన్లను అందించారు. లబ్ధిదారులకు పౌష్టికాహారాన్ని పారదర్శకంగా పంపిణీ చేసేందుకు 'పోషణ్ ట్రాకర్' యాప్‌ను ప్రభుత్వం ప్రవేశపెట్టింది.

పాత ఫోన్లలో సర్వర్ స[illegible] సాఫ్ట్‌వేర్ అప్‌డేట్ కాకపోవడం, డిస్ప్లేలు పగిలిపోవడంతో అంగన్‌వాడీ టీచర్లు తీవ్ర ఇబ్బందులు పడ్డారు. ముఖ్యంగా చిన్నారుల తల్లిదండ్రుల ఫేషియల్ రికగ్నైజేషన్ సిస్టం (ఎఫ్ఆర్ఎస్) నమోదులో తీవ్ర జాప్యం జరిగేది. ఆర్థిక స్థోమత ఉన్న కొందరు కార్యకర్తలు సొంతంగా 4జీ ఫోన్లు కొనుగోలు చేసుకున్నారు. మరికొందరు పాత ఫోన్లతోనే కుస్తీ పడుతూ రికార్డుల నమోదులో వెనుకబడ్డారు. ఈ క్రమంలో కలెక్టరేట్‌లో ఇటీవల అంగన్ వాడీ సిబ్బందికి నూతన ఫోన్లను పంపిణీ చేశారు.

తూప్రాన్ (ప్రజాజ్యోతి) ఏప్రిల్ 23:
తూప్రాన్ మండలం మల్కాపూర్, ఘనపూర్ గ్రామాల్లో నాబార్డ్ ఆధ్వర్యంలో మహిళల సాధికారతకు దిశానిర్దేశంగా 20 రోజులపాటు బ్యూటీ అండ్ పర్సనల్ వెల్నెస్ శిక్షణ విజయవంతంగా నిర్వహించారు. గ్రామీణ మహిళలకు ఉపాధి అవకాశాలు కల్పించే లక్ష్యంతో నిర్వహించిన ఈ శిక్షణలో...

మిగతా 3లో...

నాబార్డ్ శిక్షణతో మహిళలకు కొత్త ఉపాధి మార్గాలు

-20 రోజుల శిక్షణతో స్వయం ఉపాధి వైపు గ్రామీణ మహిళలు

కాళేశ్వరం ప్రాజెక్టు మరమ్మత్తులు చేసి సాగునీరు అందించాలి

- ఖేడ్ మాజీ ఎమ్మెల్యే ఎం. భూపాల్ రెడ్డి

నారాయణఖేడ్, ప్రజాజ్యోతి ఏప్రిల్ 23: కుంగిన రెండు పిల్లర్లను మరమ్మతులు చేసి కాళేశ్వరం ప్రాజెక్టును పునరుద్ధరించి రైతులకు సాగునీరు అందించాలని నారాయణఖేడ్ మాజీ ఎమ్మెల్యే ఎం. భూపాల్ రెడ్డి అన్నారు.గురువారం ఏర్పాటు చేసిన విలేకరులతో సమావేశంలో ఆయన మాట్లాడుతూ.. కాంగ్రెస్ ప్రభుత్వం కాళేశ్వరం ప్రాజెక్టుపై అనవసర విమర్శలు చేస్తూ దానిని కూలేశ్వరం ప్రాజెక్టుగా ఎగతాళి చేసిందని ఆరోపించారు. తెలంగాణ తొలి ముఖ్యమంత్రి కేసీఆర్, మాజీ మంత్రి తన్నీరు హరీష్ రావుపై తప్పుడు ఆరోపణలు చేస్తూ రెండున్నర సంవత్సరాలు గడిపారని విమర్శించారు. ఇటీవల వచ్చిన కోర్టు తీర్పు వారికి చెంపపెట్టు లాంటిదని వ్యాఖ్యానించారు.ఇకపై కాంగ్రెస్ పార్టీ నాయకులు కాళేశ్వరం ప్రాజెక్టును కించపరిస్తే బీఆర్ఎస్ కార్యకర్తలు తీవ్రంగా స్పందిస్తారని హెచ్చరించారు.ఈ సమావేశంలో మండల పార్టీ అధ్యక్షుడు పరమేష్, మాజీ మున్సిపల్ చైర్మన్ నజీబ్, వైస్ చైర్మన్ పరశురాం, పట్టణ పార్టీ అధ్యక్షుడు నగేష్ సెట్, సర్పంచులు వెంకటేశం, గణపతి, మోహన్ రెడ్డి, మాజీ కౌన్సిలర్ విటల్, మాజీ సర్పంచులు రాజు నాయక్, రవీందర్ నాయక్, ఉపసర్పంచ్ శంకర్ తదితరులు పాల్గొన్నారు.

స్తంభించిన సామాన్యుడి ప్రయాణం

-రోడ్లపైన ప్రయాణీకుల నిరీక్షణ

-అడ్డగోలు వసూళ్లకు పాల్పడుతున్న ప్రయివేటు వాహన దారులు

అందోలు, ఎప్రిల్23, (ప్రజాజ్యోతి): ఆర్టీసీ కార్మికుల సమ్మె కారణంగా సామాన్యుడి ప్రయాణం స్తంభించింది. ఎక్కడ చూసినా ప్రయాణీకులు రోడ్లపైన తమను గమ్యస్థానాలకు చేర్చే వాహణాల కోసం నిరీక్షిస్తూ కనిపిస్తున్నారు. అందోలు మండలం పరిసర గ్రామాల ప్రజలు పట్టణాలకు, వివిధ ప్రాంతాలకు ప్రయాణాలు కొనసాగించేందుకు, తమ సొంత పనులు చక్కదిద్దేందుకు స్థానిక పట్టణం అయిన జోగిపేట బస్ స్టాండ్ కు నిత్యం వందలాది మంది ప్రయాణికులు తరలి వస్తుంటారు. అయితే గత రెండు రోజుల క్రితం మొదలైన ఆర్టీసీ కార్మికుల సమ్మె కారణంగా సామాన్యుడి ప్రయాణం నరక ప్రయాంగా కొనసాగుతుంది. ఉదయం నుంచి బస్టాపుల్లో వేచి చూస్తున్నా ఒక్క బస్సు రాకపోవడంతో ప్రైవేట్ వాహనాలలో ప్రయాణం ప్రమాదకరం అని తెలిసినా ప్రయాణం కొనసాగించక తప్పడం లేదు. ప్రయాణీకులు తాము చేరుకోవాల్సిన సుదూర గమ్యాలకు సైతం ఆటోలపై వెళుతున్నారు. ఇదే అదునుగా భావించిన ప్రైవేటు వాహనదారులు అడ్డగోలు వసూళ్లకు పాల్పడుతున్నారు పరిమితికి మించి ప్రయాణికులను వాహనాల్లో ఎక్కిస్తున్నారు. కనీస చార్జీలకు రెట్టింపు చార్జీలు వసూలు చేస్తున్నారు. తప్పనిసరి పరిస్థితుల్లో సామాన్య ప్రజలు అధిక చార్జీలు చెల్లించి మరీ ప్రమాదకర పరిస్థితుల్లో ప్రయాణిస్తున్నారు. **సామాన్యుడి పైనే సమ్మె ప్రభావం** ఆర్టీసీ కార్మికుల సమ్మె ప్రభావం సామాన్య ప్రజలపైనే పడుతోంది. సామాన్య, మధ్యతరగతి ప్రజలు నిత్యం ఆర్టీసీ బస్సుల్లో అధికంగా ప్రయాణిస్తుంటారు. సొంత వాహనాలు లేని కారణంగా ఎక్కడికి వెళ్లాలన్నా ఆర్టీసీ బస్సుల్లోనే పయనిస్తుంటారు. ప్రైవేటు ఉద్యోగాలు చేయడానికి పట్నానికో.. మరో ఊరిలో పనికో.. సొంత పనులు చెక్కదిద్దుకోవడానికో.. ఏదో ఒక కారణం చేత నిత్యం వేలాది మంది ప్రజలు ఆర్టీసీ బస్సుల ప్రయాణం పైనే ఆధారపడి తమ ఇళ్ల నుండి బయలుదేరుతారు. అలాంటిది రెండు రోజులుగా కొనసాగుతున్న సమ్మె కారణంగా ఆర్టీసీ బస్సులు నడవక సామాన్య ప్రయాణీకులు రోడ్ల పైన ప్రత్యామ్నాయ ప్రయాణాల కోసం పడిగాపులు కాయాల్సి వస్తోంది. ఉన్నత ఉద్యోగాలు చేస్తున్న వారు, ఆర్థికంగా పటిష్టంగా ఉన్నవారు, వ్యాపారవేత్తలు తమ సొంత వాహనాలలో ప్రయాణాలు కొనసాగిస్తున్నారు. అయితే సామాన్య ప్రజల విలాసవంతమైన ప్రయాణ వనరు ఆర్టీసీ బస్సులు సమ్మె కారణంగా నడవక పోవడం చేత సామాన్య ప్రజలు ప్రైవేటు వాహనాలను ఆశ్రయిస్తూ, గంటల తరబడి రోడ్లపై వేచి ఉంటూ అధిక చార్జీలు చెల్లిస్తూ ప్రమాదపుటంచున ప్రయాణాలు కొనసాగిస్తున్నారు.

ఆర్టీసి ఉద్యోగులకు మద్దతుగా మాజీ ఎమ్మెల్యే సంఘీభావం

నారాయణఖేడ్, ప్రజాజ్యోతి ఏప్రిల్ 23: ఆర్టీసీ ఉద్యోగుల సమ్మెకు మద్దతుగా గురువారం నారాయణఖేడ్ మాజీ ఎమ్మెల్యే మహారెడ్డి భూపాల్ రెడ్డి సంఘీభావం తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. కాంగ్రెస్ ప్రభుత్వం ఎన్నికల మేనిఫెస్టోలో ఆర్టీసీ ఉద్యోగులకు అనేక హామీలు ఇచ్చి, వారి ఓట్లతో అధికారంలోకి వచ్చిందని విమర్శించారు.ప్రభుత్వం ఏర్పడి రెండున్నర సంవత్సరాలు గడిచినా ఇప్పటికీ ఆ హామీలను అమలు చేయలేదని ఆయన ఆవేదన వ్యక్తం చేశారు. ఉద్యోగులతో చర్చలు జరపాల్సిన ప్రభుత్వం, వారిని పిలవకుండా సమ్మెకు దిగితే పోలీసులతో అడ్డుకోవడం, లాఠీచార్జీలు చేయించడం, కేసులు నమోదు చేయించడం అన్యాయమని పేర్కొన్నారు.ఆర్టీసీ ఉద్యోగుల న్యాయమైన డిమాండ్లు నెరవేర్చే వరకు బీఆర్ఎస్ పార్టీ పూర్తిస్థాయిలో వారికి అండగా ఉంటుందని తెలిపారు.ఈ కార్యక్రమంలో మాజీ జెడ్పిటిసి నర్సింహారెడ్డి, మండల పార్టీ అధ్యక్షుడు పరమేష్, పట్టణ పార్టీ అధ్యక్షుడు నగేష్ సేట్, మాజీ సర్పంచులు రాజు నాయక్, రవీందర్ నాయక్, ఆర్టీసీ ఉద్యోగులు తదితరులు పాల్గొన్నారు.

సత్యవ్రత్ పార్థివ దేహానికి నివాళులు అర్పించిన మంత్రి దామోదర

అందోలు, ఎప్రిల్23, (ప్రజాజ్యోతి):జోగిపేట కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు సత్యవ్రత్ అనారోగ్యంతో మరణించిన సమాచారం తెలుసుకొని స్వయంగా వెళ్లి వారి కుటుంబ సభ్యులను ఓదార్చారు. ఈ సందర్భంగా మంత్రి దామోదర రాజనరసింహ గురువారం జోగిపేటలో సత్యవ్రత్ పార్థివ దేహానికి జరుగుతున్న దహణ సంస్కారాలకు స్వయంగా హాజరై సత్యవ్రత్ పార్థివ దేహానికి పూలమాల వేసి ఘనంగా నివాళులర్పించారు. అనంతరం వారితో ఉన్న అనుబంధాన్ని గుర్తు చేసుకున్నారు. వారి కుటుంబ సభ్యులకు తన ప్రగాఢ సానుభూతిని తెలిపారు. కార్యక్రమంలో స్థానిక నాయకులు, కౌన్సిలర్లు పాల్గొన్నారు.

ఖేడ్ లో ఉచిత సమ్మర్ వాలీబాల్ కోచింగ్ క్యాంప్

-24 నుండి ప్రారంభం పీడీ ఎస్.సంగ్రామ్

నారాయణఖేడ్, ప్రజాజ్యోతి ఏప్రిల్ 23: గ్రామీణ స్థాయిలో క్రీడలకు ప్రోత్సాహం అందించేందుకు నారాయణఖేడ్‌లో ఈ నెల 24 వ తేదీ నుండి వాలీబాల్ సమ్మర్ కోచింగ్ క్యాంప్ నిర్వహించనున్నట్లు పీడీ ఎస్. సంగ్రామ్ తెలిపారు. ఆయన ఒక ప్రకటనలో పేర్కొంటూ.. ఈ నెల 24వ తేదీ నుండి 2 జూన్ 2026 వరకు ఈ కోచింగ్ క్యాంప్ నిర్వహించబడుతుందన్నారు. ఈ శిక్షణ శిబిరం ప్రతిరోజూ ఉదయం 6 గంటల నుండి 9 గంటల వరకు, సాయంత్రం 4 గంటల నుండి 7 గంటల వరకు కొనసాగుతుందని తెలిపారు. యువతలో క్రీడా నైపుణ్యాలను పెంపొందించేందుకుఈకార్యక్రమంఎంతోఉపయోగకరమనిపేర్కొన్నారు.ఈకోచింగ్‌క్యాంప్‌నారాయణఖేడ్‌లోనిజిల్లాపరిషత్‌ఉన్నతపాఠశాల మైదానంలోనిర్వహించబడుతుందన్నారు. వాలీబాల్‌పై ఆసక్తి ఉన్న యువకులు, విద్యార్థులు ఈ అవకాశాన్ని వినియోగించుకోవాలని సూచించారు.శిక్షణ పూర్తిగా ఉచితంగా అందించబడుతుందని తెలిపారు. మరిన్ని వివరాలకు 9908925097 నంబర్‌ను సంప్రదించాలన్నారు.

సైనిక పాఠశాలకు ఎంపికైన విద్యార్థికి ఘన సన్మానం

నారాయణఖేడ్, ప్రజాజ్యోతి ఏప్రిల్ 23: నారాయణఖేడ్ మండలం అనంతసాగర్ గ్రామంలోని ప్రాథమిక పాఠశాలలో ఐదవ తరగతి చదువుతున్న కొండా పార్థసారథి కరీంనగర్ జిల్లా రుక్మాపూర్ సైనిక పాఠశాలకు ఎంపిక కావడం పాఠశాలకు, గ్రామానికి గర్వకారణమని పాఠశాల ప్రధానోపాధ్యాయురాలు శోభారాణి అన్నారు. గురువారం పాఠశాల ఉపాధ్యాయ బృందం విద్యార్థి పార్థసారథిని మరియు అతని తండ్రిని ఘనంగా సన్మానించింది. విద్యార్థి కృషి, పట్టుదల, తల్లిదండ్రుల ప్రోత్సాహం వలన ఈ విజయాన్ని సాధించాడని ఉపాధ్యాయులు అభినందించారు.ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు ఎక్కం పాండురంగారెడ్డి, జాదవ్ కాశీనాథ్, దుర్గం పండరి, పుప్పాల గంగామోహన్ పాల్గొన్నారు. అలాగే గ్రామ పంచాయతీ కార్యదర్శి యాదయ్య హాజరై విద్యార్థిని అభినందించారు.ఈ సందర్భంగా గ్రామస్థులు కూడా పార్థసారథికి శుభాకాంక్షలు తెలుపుతూ, భవిష్యత్తులో మరింత ఉన్నత స్థానాలకు చేరాలని ఆకాంక్షించారు.

పలు శుభకార్యాల్లో పాల్గొన్న మాజీ ఎమ్మెల్యే

రాయికోడ్ ఏప్రిల్ 23 (ప్రజాజ్యోతి): మండలంలో జరిగిన పలు శుభకార్యాల్లోమాజీఎమ్మెల్యే చంటి క్రాంతి కిరణ్ పాల్గొన్నారు.బీఆర్ఎస్ నాయకులు మండలి అంజన్న కుమారులు, కర్చల్ గ్రామానికి చెందిన సంగమేశ్వర్ కుమారుల నూతన వస్త్రాలంకరణ కార్యక్రమానికి హాజరై చిన్నారులను ఆశీర్వదించారు. అనంతరం ఏర్పాటు చేసిన విందులో పాల్గొన్నారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పార్టీ కార్యకర్తలకు బీఆర్ఎస్ ఎల్లవేళలా అండగా ఉంటుందని తెలిపారు.ఈ కార్యక్రమంలో బీఆర్ఎస్ పార్టీ రాష్ట్ర నాయకులు జైపాల్ రెడ్డి, మండల అధ్యక్షులు చేవెళ్ల విట్టల్, మండల ప్రధాన కార్యదర్శి కె. శంకర్, మాజీ వరం ఛైర్మన్ తుకారాం, మాజీ మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్ మారుతి, గ్రామ పార్టీ అధ్యక్షులు మల్లేశం, నారాయణ, శంకర్, ఉపసర్పంచ్ శివకుమార్, యువత అధ్యక్షుడు అంజి తదితరులు పాల్గొన్నారు.

పాఠశాలలో వార్షికోత్సవ వేడుకలు ఘనంగా నిర్వహణ

కల్హేర్. 23.ఏప్రిల్. ప్రజా జ్యోతిః

సంగారెడ్డి జిల్లాలోని మండల కేంద్రమైన కల్హేర్ మండలం లోని మార్డి మండల పరిషత్ ప్రాథమిక పాఠశాలలో వార్షికోత్సవ వేడుకలు కన్నులపండువగా జరిగాయి. విద్యార్థులు ఆటపాటలతో అలరించగా, ప్రతి విద్యార్థికి ప్రత్యేకంగా తీర్చిదిద్దడానికి కృషి చేస్తున్న ఉపాధ్యాయులు విద్యార్థుల యొక్క పాటలు పాటలు గుర్తించడానికి ఇలాంటి వార్షికోత్సవాలు వాళ్ల పాల్గొని విధి విధానాలపై గుర్తించడానికి వీలు కలుగుతుందని ప్రధానోపాధ్యాయులు తెలిపారు ప్రతి ఒక్క తల్లిదండ్రులు రాష్ట్ర ప్రభుత్వం అందిస్తున్న ప్రభుత్వ పాఠశాలలు లోని తమ పిల్లలను చదివించాలని ప్రత్యేకంగా కోరారు. అనంతరం వారికి ప్రోగ్రెస్ కార్డులను పంపిణీ చేశారు. ప్రధానోపాధ్యా యుడు దేవిసింగ్, ఉపాధ్యాయులుస్వామి,హన్మంతు,వి. వి. దుర్గాప్రసాద్తదితరులుపాల్గొనారు. చిన్నారులప్రతిభనుఉపాధ్యాయులు. విద్యార్థులతల్లిదండ్రులువిద్యార్థులకు అభినందించారు.

అంత్యక్రియలకు ఆర్థిక సాయం

అందోలు, ఎప్రిల్23, (ప్రజాజ్యోతి): అనారోగ్యం కారణం చేత అకాల మరణం చెందిన ఉసిరిక పల్లి బీరప్ప కుటుంబీకులకు సర్పంచ్ సునీత మహిపాల్ రూ.6వేలు ఆర్థిక సహాయం అందజేశారు. ఈ సందర్భంగా నాయకులు శేరి వెంకటరెడ్డి, వీరన్న లతో కలిసి బీరప్ప కుటుంబీకులకు తమ ప్రగాఢ సానుభూతిని వ్యక్తపరిచారు. అనంతరం బీరప్ప పార్థివ దేహం వద్ద అంజలి ఘటించి నివాళులు అర్పించారు. పెద్ద దిక్కును కోల్పోయి శోకసంద్రంలో మునిగిపోయిన కుటుంబ సభ్యులను ఓదార్చే ప్రయత్నం చేశారు. అంత్యక్రియల కోసం 6వేల రూపాయల ఆర్థిక సాయాన్ని సర్పంచ్ సునీత మహిపాల్ బీరప్ప కుమారుడు దశరథ్ కు అందజేశారు. కార్యక్రమంలో పార్టీ నాయకులు యాదయ్య, బాలరాజ్, పెంటయ్య లు పాల్గొన్నారు. కాగా సర్పంచ్ ఎన్నికల్లో ఇచ్చిన ఆమె మేరకు సునీత మహిపాల్ హామీల అమలు పరంపరను కొనసాగిస్తుండడం పట్ల గ్రామస్తులు హర్షం వ్యక్తం చేస్తున్నారు.

సామాన్య ప్రజల గౌరవ నివాసం ఇందిరమ్మ ఇల్లు

-ఇందిరమ్మ ఇంటి ప్రారంభోత్సవం సందర్భంగా సర్పంచ్ సునీతా మహిపాల్

అందోలు ఏప్రిల్23, (ప్రజా జ్యోతి): సామాన్య ప్రజల గౌరవ నివాసం ఇందిరమ్మ ఇల్లు అని నూతనంగా నిర్మించిన ఇందిరమ్మ ఇంటి ప్రారంభోత్సవం సందర్భంగా సర్పంచ్ సునీత మహిపాల్ అన్నారు. అందోలు మండల పరిధిలోని కన్సాన్ పల్లి గ్రామంలో సర్పంచ్ సునీత మహిపాల్ గురువారం ఇందిరమ్మ ఇంటి ప్రారంభోత్సవంలో పాల్గొని నాయకులు శేరి వెంకట్ రెడ్డి, కృష్ణ లతో కలిసి రిబ్బన్ కట్ చేసి గృహప్రవేశం చేసారు. ఈ సందర్భంగా సర్పంచ్ సునీత మహిపాల్ మాట్లాడుతూ.. కాంగ్రెస్ ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన ఇందిరమ్మ ఇండ్ల పథకం సామాన్య ప్రజల గౌరవ నివాసంగా పేరుగాంచిందని అన్నారు. ఇందిరమ్మ ఇల్లు పేదోడి గౌరవ నివాసంగా గుర్తింపు పొందడంతో పాటు, మధ్య తరగతి కుటుంబానికి సరిపడే విధంగా ఇందిరమ్మ ఇంటి నమూనా ఉందన్నారు. గత ప్రభుత్వం పేదలకు ఇండ్లు ఇస్తామని గొప్పలు చెప్పింది తప్ప ఆచరణలో అది సాధ్యం కాలేదు అన్నారు. మొదటి విడతలో భాగంగా గ్రామంలో 20 పైగా ఇందిరమ్మ ఇళ్ల నిర్మాణం వివిధ దశల్లో కొనసాగుతుందని, అందులో కొన్ని పూర్తయి ఉపయోగంలోకి వచ్చాయన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వం అర్హులైన పేదలకు ఇందిరమ్మ ఇండ్లకు అవసరమైన నిధులు సకాలంలో అందజేస్తుందన్నారు. ఎటువంటి రాజకీయ ప్రమేయం లేకుండా నేరుగా లబ్ధిదారుల ఖాతాల్లో ఐదు లక్షల రూపాయలు జమ చేస్తున్న కాంగ్రెస్ ప్రభుత్వం పట్ల లబ్ధిదారులు కృతజ్ఞతతో ఉండాలన్నారు. ఈ ఆర్థిక సంవత్సరంలో రెండవ విడతలో మంత్రి దామోదర రాజనర్సింహ సహకారంతో మన గ్రామానికి మరిన్ని ఎక్కువ ఇందిరమ్మ ఇండ్లు మంజూరు చేయించేందుకు కృషి చేస్తామన్నారు. కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ నాయకులు బాలయ్య, వీరన్న, పెంటయ్య, దుర్గయ్య పంచాయతీ కార్యదర్శి నాగరాజు తదితరులు పాల్గొన్నారు.

లూజ్ ఎల్టీ లైన్ సమస్య పరిష్కారం - లైన్మెన్ సేవలకు ప్రశంసలు

రాయికోడ్ ఏప్రిల్ 23 (ప్రజా జ్యోతి): గ్రామ శివారులోని పాషా పటేల్ వ్యవసాయ క్షేత్రానికి వెళ్లే ఎల్టీ లూజ్ లైన్ సమస్యను స్థానికుల మేరకు వెంటనే పరిష్కరించారు.సమాచారం అందుకున్న వెంటనే లైన్మెన్ మక్సూద్ స్పందించి, సంబంధిత లైన్‌ను స్ట్రెంగ్తెనింగ్ చేసి సరిచేశారు. దీంతో రైతులకు కలిగిన ఇబ్బందులు తొలగిపోయాయి.ఇంకెక్కడైనా గ్రామ పరిసరాల్లో లేదా వ్యవసాయ క్షేత్రాల్లో లూజ్ లైన్లు ఉన్నట్లయితే తమ దృష్టికి తీసుకురావాలని వినియోగదారులను కోరారు.ఎల్లప్పుడూ అందుబాటులో ఉండి సమస్యలను త్వరితగతిన పరిష్కరిస్తున్న లైన్మెన్ మక్సూద్ సేవలను స్థానికులు ప్రశంసిస్తున్నారు.

నాబార్డ్ శిక్షణతో మహిళలకు కొత్త ఉపాధి మార్గాలు

-20 రోజుల శిక్షణతో స్వయం ఉపాధి వైపు గ్రామీణ మహిళలు

తూప్రాన్ (ప్రజాజ్యోతి) ఏప్రిల్ 23: తూప్రాన్ మండలం మల్కాపూర్, ఘనపూర్ గ్రామాల్లో నాబార్డ్ ఆధ్వర్యంలో మహిళల సాధికారతకు దిశానిర్దేశంగా 20 రోజులపాటు బ్యూటీ అండ్ పర్సనల్ వెల్నెస్ శిక్షణ విజయవంతంగా నిర్వహించారు. గ్రామీణ మహిళలకు ఉపాధి అవకాశాలు కల్పించే లక్ష్యంతో నిర్వహించిన ఈ శిక్షణలో పలువురు మహిళలు చురుకుగా పాల్గొని నైపుణ్యాలను అభివృద్ధి చేసుకున్నారు.శిక్షణ పూర్తి చేసుకున్న మహిళలకు నాబార్డ్ ఏజీఎం తేజ, ఎల్‌డీఎం బాపూజీ, గ్రామ సర్పంచ్ ఆంజనేయులు గౌడ్ కలిసి సర్టిఫికెట్లను అందజేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ మహిళలు స్వయం ఉపాధి వైపు అడుగులు వేయాలని, బ్యూటీ పార్లర్‌ల స్థాపనకు బ్యాంకులు ఆర్థిక సహాయం అందించడానికి సిద్ధంగా ఉన్నాయని తెలిపారు.ఈ కార్యక్రమంలో ఆర్బిఐ ఎల్డిఓ శ్రావ్య, కోఆర్డినేటర్ టీజీ రెడ్డి, డిసిసిబి మేనేజర్ ప్రవీణ్ గౌడ్, శిక్షకులు శ్రీవాణి, స్రవంతి పాల్గొన్నారు.

రక్తహీనతతో బాధపడుతున్న మహిళలకు లవంగం (ఎశ్రీశీజవం) యొక్క ప్రయోజనాలు

లవంగం ఒక సహజ మసాలా, ఇందులో యాంటీ-ఆక్సిడెంట్లు, యాంటీ-ఇన్ఫ్లమేటరీ గుణాలు ఉంటాయి

రక్తహీనత (అనేమైనా) ఉన్న మహిళలకు ఇది రక్తాన్ని శుద్ధి చేస్తుంది

కల్వ్ర్. 23.ఏప్రిల్. ప్రజా జ్యోతిః

ఇమ్యూనిటీని పెంచుతుంది, హీమోగ్లోబిన్ స్థాయిలను మెరుగుపరచడానికిసహాయపడుతుంది.ప్రధాన లాభాలు:రక్త శుద్ధి: యాంటీ–బ్యాక్టీరియల్ గుణాలు రక్తాన్ని క్లీన్ చేసి, ఆక్సిజన్ ప్రసరణ మెరుగుపరుస్తాయి.ఇమ్యూనిటీ బూస్ట్: పోషకాలు శరీర ప్రతిరోధ శక్తిని పెంచుతాయి, అలసట తగ్గిస్తాయి.గుండె ఆరోగ్యం: చెడు కొలెస్ట్రాల్ తగ్గించి, రక్త ప్రసరణ మెరుగుపరుస్తుంది.జీర్ణ సమస్యలు: జీర్ణాన్ని మెరుగుపరచి, ఐరన్ శోషణకు సహాయపడుతుంది (రక్తహీనతకు మంచిది).ఎలా వాడాలి? (సురక్షితమైన పద్ధతులు):నేరుగా తినడం: 1–2 లవంగాలు రోజూ నోట్లో వేలాడితినండిలేదా నీటిలో మరిగించి తాగండి.చాయ్/టీలో: టీలో 2–3 లవంగాలు వేసి మరిగించి తాగండి, రోజుకు 1–2 కప్పులు.పొడి రూపంలో: లవంగం పొడి (1/4 టీస్పూన్) తేనెతో కలిపి తీసుకోండి.గర్భిణీలు, కొన్ని మందికి అలర్జీ ఉంటే డాక్టర్ సలహా తీసుకోండి. రోజుకు 1–3 గ్రాములు మాత్రమే.వంటలో ఎలా చేయాలి (సులభ రెసిపీలు):లవంగ టీ (రక్త పెంచే):ప 1 గ్లాస్, 2 లవంగాలు, 1/2 టీస్పూన్ పొడి ఏలకులు, అల్లం ముక్క వేసి 5 నిమిషాలు మరగలెడి. వడకట్టి, తేనె జోడించి తాగండి. ఉదయం ఖాళీ గొట్టుకు బెస్ట్.లవంగ బాల్ (అనీమియా రెమెడీ):లవంగం పొడి 1 టీస్పూన్, ద్రాక్ష ఆకుకూరల పొడి 1 టీస్పూన్, తేనె కలిపి మబ్బులు చేసి రోజూ 1 తినండి (ఐరన్ రిచ్).కూరల్లో: కూరలు, పులావ్‌లో 2–3 లవంగాలు వేసి వండండి -- రుచి, ఆరోగ్యం రెండూ వస్తాయి.రక్తహీనతకు ఐరన్ రిచ్ ఫుడ్స్ (పాలకూర, దానిమ్మ, బీట్‌రూట్)తో కలిపి వాడండి. డాక్టర్ సలహా తప్పనిసరి!?రోజుకు లవంగం ఎంత ఎక్కువ తినాలి.రక్తహీనత ఉన్న మహిళలు సహా సాధారణ వ్యక్తులకు రోజుకు 1–3 లవంగాలు (సుమారు 1–3 గ్రాములు) మాత్రమేతీసుకోవడంసురక్షితంమరియుప్రయోజనకరం.వివరాలు :సిఫార్సు మోతాదు: 1–2 లవంగాలు (బ్రేక్‌ఫాస్ట్ తర్వాత లేదా భోజనం తర్వాత) -- ఇమ్యూనిటీ, జీర్ణక్రియ, రక్త శుద్ధికి చాలు.గరిష్ట లిమిట్: 3 లవంగాలకు మించకూడదు. అధిక మోతాదు (యూజెనాల్ వల్ల) కాలేయానికి, కడుపుకు హాని (మంట, గడ్డకట్టడం) కలిగించవచ్చు.జాగ్రత్తలు: గర్భిణీలు, పిల్లలు, అలర్జీ ఉన్నవారు డాక్టర్ సలహా తీసుకోండి. మొదటి వారాల్లో 1 లవంగం నుండి ప్రారంభించండి.?రోజుకు లవంగం ఎంత ఎక్కువ తినాలిరక్తహీనత ఉన్న మహిళలు సహా సాధారణ వ్యక్తులకు రోజుకు 1–3 లవంగాలు (సుమారు 1–3 గ్రాములు) మాత్రమే తీసుకోవడం సురక్షితం మరియు ప్రయోజనకరం.వివరాలు:సిఫార్సు మోతాదు: 1–2 లవంగాలు (బ్రేక్‌ఫాస్ట్ తర్వాత లేదా భోజనం తర్వాత) -- ఇమ్యూనిటీ, జీర్ణక్రియ, రక్త శుద్ధికి చాలు.గరిష్ట లిమిట్: 3 లవంగాలకు మించకూడదు. అధిక మోతాదు (యూజెనాల్ వల్ల) కాలేయానికి, కడుపుకు హాని (మంట, గడ్డకట్టడం) కలిగించవచ్చు.జాగ్రత్తలు: గర్భిణీలు, పిల్లలు, అలర్జీ ఉన్నవారు డాక్టర్ సలహా తీసుకోండి. మొదటి వారాల్లో 1 లవంగం నుండి ప్రారంభించండి.?లవంగం లివర్, కిడ్నీ సమస్యలు ఉన్నవారికి ఎలా ప్రమాదకరంలవంగంలోని యూజెనాల్ (ఏయుగేనోల్) అనే కాంపౌండ్ అధిక మోత్రమైతే టాక్సిక్‌గా పనిచేస్తుంది, ముఖ్యంగా ఇప్పటికే లివర్/కిడ్నీ దెబ్బతిన్నవారిలో ఇది మరింత తీవ్రతర సమస్యలు తీసుకురావచ్చు.లివర్ (కాలేయం) ప్రమాదాలు:టాక్సిన్ ఎఫెక్ట్: యూజెనాల్ లివర్ సెల్స్‌ను దెబ్బతీస్తుంది, పచ్చకామెర్లు (జాండిస్), నెక్రోసిస్ (కణాల మరణం)కు దారితీస్తుంది.ప్రస్తుత సమస్యలు మోస్తరు: హెపటైటిస్, ఫ్యాటీ లివర్, సిరాసిస్ ఉన్నవారిలో లివర్ ఫంక్షన్ మరింత దెబ్బతింటుంది. కొన్ని కేసుల్లో ఫిట్స్, లివర్ డ్యామేజ్ వరకు వెళ్లవచ్చు.త్వరగా ప్రభావం: లవంగ నూనె లేదా అధిక మోతాదు తీసుకున్న వెంటనే లివర్‌పై ఆగ్రహం చూపిస్తుంది.కిడ్నీ (మూత్రపిండాలు) ప్రమాదాలు:ఉష్ణోగ్రత పెరగడం: అధిక లవంగం శరీరంలో వేడెక్కి కలిగించి, కిడ్నీల పనితీరును దెబ్బతీస్తుంది.సమస్యల పెరుగుదల: ఇప్పటికే కిడ్నీ డ్యామేజ్ ఉన్నవారిలో టాక్సిన్లు సఞ్చరించి, ఫంక్షన్ మరింత దిగజారడానికి దారితీస్తుంది.ఫ్లూయిడ్ ఇంబాలెన్స్: తీవ్ర కేసుల్లో శరీరంలో ద్రవాల అసమతుల్యత వచ్చి ప్రాణాంతకం కావచ్చు.సలహా: లివర్/కిడ్నీ సమస్యలు ఉన్నవారు లవంగాలు పూర్తిగా నివారించాలి లేదా చాలా తక్కువ మోత్రము (1/4 లవంగం) మాత్రమే, లవంగం గర్భిణీలకు హానులు (ప్రమాదాలు):లవంగాల్లోని యూజెనాల్ అధిక మోత్రమైతే టాక్సిక్‌గా పనిచేస్తుంది, గర్భిణీలకు ప్రమాదకరం.ప్రధాన రిస్కులు:బిడ్డ ఎదుగుదలపై ప్రభావం: ఫీటస్ అభివృద్ధిని దెబ్బతీస్తుంది, అసాధారణ పెరుగుదల లేదా లోపాలకు దారితీయవచ్చు.అలర్జీలు ఉ ఉష్ణోగ్రత: దద్దుర్లు, దురద, శ్వాస కష్టం, చర్మ సమస్యలు (ఊత, రాష్).అజీర్ణం ఉ వాంతులు: కడుపు మంట, పుల్లటి, అతిసారం పెరగవచ్చు.లివర్/కిడ్నీ ఒత్తిడి: ఇప్పటికే బరువైన గర్భావస్థలో అవయవాలపై ఆగ్రహం.పాలిచ్చే తల్లుల్లో: పాల రుచి మారి, బిడ్డకు అలర్జీ కలిగించవచ్చు.సలహా: గర్భిణీలు లవంగాలు పూర్తిగా నివారించాలి (మసాలాలో కూడా తక్కువ). నూనె, సప్లిమెంట్స్ మరింత ప్రమాదం. వైద్యుడి సలహా తప్పకుండా తీసుకోండి -- శాస్త్రీయ ఆధారాలు లేకపోవడం వల్ల రిస్క్ ఎక్కువ.లవంగం (జశ్రీశీజవ) పండించే విధానం (సాగు పద్ధతి):లవంగం సైజీజిమ్ ఆరోమాటికమ్ అనే ఎప్పుడూ పచ్చని చెట్టు యొక్క కుండల ఆకుపచ్చ ఫ్లవర్ బడ్స్ (పూసల మొగ్గలు). ఇవి పూసే ముందు తీసి ఆరబెట్టి ఉష్ణంగా చేస్తారు.సాగు వివరాలు:వాతావరణం: ఉష్ణమండల (20–30ఖీజ), తేమగా ఉండే ప్రదేశాలు (వర్షపాతం 150–250 సెం.మీ). సముద్ర మట్టం నుండి 1000 మీ. ఎత్తు వరకు. కేరళ, తమిళనాడు (నీలగిరి, మేఘమలై)లో బాగా పండుతుంది.మట్టి: లోమ, బాగా డ్రైనేజీ ఉండే రెడ్/లేటరైట్ సాయిల్ (జూ 5.5–6.5).ప్రవర్ధనం నాటడం:విత్తనాలు: పండిన ఫలాల నుండి తీసి, నీటిలో 24 గంటలు నానబెట్టి నారుమట్టిలో (నీడలో) విత్తండి. మొలకెత్తిక 43–88% (పెద్ద విత్తనాలు బెటర్).నారు: 1–1.5 సంవత్సరాల వయస్సు నారును వర్షాకాలంలో 6ఇ6 మీ. దూరంలో (1 మీ. లోతు గుండల్లో, పశువు ఎరువుంమట్టి) నాటండి.కంటేఇనర్: ఇంట్లో పెంచాలంటే 24 గంటలు నానబెట్టిన విత్తనాలు/నిమ్మ ముక్కలో పెట్టి కుండలో నాటండి. మితమైన కాంతి, తేమ.పోషణ ఉ సంరక్షణ:ఎరువులు: మొదటి 2–3 నెలలు ప్రతి మొక్కకు 4 కేజీ పశువు ఎరువు ం 25 గ్రా. పొటాష్ (జూలై, సెప్టెంబర్). 8 సంవత్సరాల చెట్టుకు 50 కేజీ కంపోస్ట్ ం చీఖ.నీరు: వేసవిలో రెగ్యులర్, ఎక్కువ నీరు చెడు.పంట: 4–8 సంవత్సరాల్లో మొదలు. పూసలు గులాబీ నుండి ఆకుపచ్చగా మారినప్పుడు (ఆకుపచ్చ దశలో) చెట్టు కదిపి ఊడా పట్టి సంప్రదించి తీస్తారు.పంటలో తీసుకోవడం ఉ ప్రాసెసింగ్:పిక్కింగ్: చేతితో జాగ్రత్తగా (సూర్యకాంతిలో రాల్డ్ లాగా వాడకూడదు).డ్రైయింగ్: 3–5 రోజులు ఎండలో లేదా 40–50ఖీజ ఓవెన్‌లో ఆరబెట్టండి. రంగు డార్క్ బ్రౌన్, చిటికిలి పచ్చతో ఉండాలి.డిసీజెస్: ఎలె చుక్క (లీఫ్ స్పాట్) -- ఫంగసైడ్స్ స్ప్రే చేయాలి.ఇంట్లో కంటేఇనర్ పెంచుకోవచ్చు కానీ పూర్తి పంట 3–4 సంవత్సరాలు పడుతుంది. లాభాలు బాగున్నాయి (ఎక్స్‌పోర్ట్ డిమాండ్). రైతు తమ సమీప వ్యవసాయ అధికారుల యొక్క సలహాలు సూచనలు పాటించి అధిక లాభాలు పొందడానికి సలహాలు సూచనలు తీసుకోవాలి.

ప్రభుత్వ పాఠశాలపై పెరిగిన నమ్మకం

-ఎంపీపీఎస్ పాఠశాలలో స్పష్టమైన మార్పు

తూప్రాన్ (ప్రజాజ్యోతి) ఏప్రిల్ 23:

తూప్రాన్ ఎంపీపీఎస్ పాఠశాలలో చివరి రోజు సందర్భంగా ప్రధానోపాధ్యాయులు లక్ష్మణ్ అధ్యక్షతన పీటీఎం సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఎంఈఓ డా. పార్వతి సత్యనారాయణ చేతుల మీదుగా ప్రతి తరగతిలో టాప్ 3 విద్యార్థులకు బహుమతులు, ప్రగతి పత్రాలు అందజేశారు.తల్లిదండ్రులు భారీగా హాజరై పాఠశాల అభివృద్ధి, విద్యార్థుల క్రమశిక్షణ, నాణ్యమైన బోధనపై సంతృప్తి వ్యక్తం చేశారు. ప్రధానోపాధ్యాయులు లక్ష్మణ్ రావడంతో పాఠశాలలో గణనీయమైన మార్పులు వచ్చాయని, ప్రభుత్వ పాఠశాలపై నమ్మకం పెరిగిందని పేర్కొన్నారు.ప్రధానోపాధ్యాయులు మాట్లాడుతూ ఉపాధ్యాయుల అంకితభావంతో ప్రైవేట్ స్కూల్స్‌కు దీటుగా విద్య అందిస్తున్నామని తెలిపారు. ఎంఈఓ కూడా ఉపాధ్యాయుల కృషిని కొనియాడారు.అత్యధిక మార్కులు సాధించిన విద్యార్థులు రమ్య, మీనాక్షి, అఖిల్, నిఖిల్, కృతిక, పవిత్ర, సాయి, హర్షవర్ధన్‌లకు బహుమతులు అందజేశారు.ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు, తల్లిదండ్రులు, విద్యార్థులు పాల్గొన్నారు.

ఆశ్రమ పాఠశాలలో ఉపాధ్యాయులమరియు తల్లిదండ్రుల సమావేశం

కౌడిపల్లి ప్రజా జ్యోతి ఏప్రిల్ 23ః

ప్రగతి నివేదిక సంక్షేమ వారోత్సవాలలో భాగంగా మండల కేంద్రమైన కౌడిపల్లి లోని ఆశ్రమ పాఠశాలలో గురువారం రోజున ఉపాధ్యాయుల మరియు తల్లిదండ్రుల సమావేశం ఘనంగా నిర్వహించుకున్నారు ఈ సమావేశానికి ముఖ్యఅతిథిగా ఎంపీడీవో శ్రీనివాస్ హాజరయ్యారు ఈ సందర్భంగా ఎంపీడీవో శ్రీనివాస్ మాట్లాడుతూ విద్యార్థుల చదువుపై ప్రత్యేక శ్రద్ధ వహించాలని అదేవిధంగా తల్లిదండ్రులు విద్యార్థులకు చిన్న వయసులోనే ద్విచక్ర వాహనాలు ఇవ్వడం వలన ప్రమాదాలు ఎక్కువ జరిగే అవకాశం ఉందన్నారు రోడ్డు నిబంధనలు అందరు పాటించాలని విద్యార్థులు అభివృద్ధి కోసం ఉపాధ్యాయులే కాకుండా పోషక మహాశయుల పాత్ర కీలకం అన్నారు మెనూ గోడకు అతికించబడి ఉందని లోపాలు ఏమి జరిగినా అందరూ అడగవచ్చు అని తెలిపారు పాఠశాల ప్రధానోపాధ్యాయులు హెచ్ డబ్ల్యు ఓ జయరాజ్ మాట్లాడుతూ పాఠశాల యొక్క ప్రగతి నివేదికను సమావేశం ముందు చదివి వినిపించారు మెనూ ప్రకారం ఆహారం అందించడం జరుగుతుందని తెలిపారు అనంతరం విద్యార్థులకు ప్రోగ్రెస్ రిపోర్ట్ ని ఎంపీడీవో చేతుల మీదుగా అందించారు తల్లిదండ్రులను శాలువాలు కప్పి ఘనంగా సత్కరించారు ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు సత్యా గౌడ్ నరేందర్ గేమ్సింగ్ మంజుల వినోద రాజేశ్వరి పిఈటి పోనిల్ ఏఎన్ఎం వెన్నెల విద్యార్థుల తల్లిదండ్రులు సిబ్బంది ఉన్నారు